సంపుటి: 1 | సంచిక: 110 | పేజీలు: 4 | వెల: 2/- www.yaadharthavaadhi.in శనివారం, 19 నవంబర్ 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

అరవింద్ నోరు అదుపులో పెట్టుకో.. లేకుంటే చెప్పుతో సమాధానం

నిజామాబాద్ ఎంపీకి కవిత స్ట్రాంగ్ వార్నింగ్

రానున్న ఎన్నికల్లో ఎక్కడ నిలబడ్డా ఓడిస్తాం
బాండ్ పేపర్‌తో పసుపు రైతలను మోసం చేసిన ఘనుడు
రాజస్థాన్ ఫేక్ సర్టిఫికెట్‌పై ఈసీకే ఫిర్యాదు
బీజేపీలో చేరమన్న మాట వాస్తవమేనన్న ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,నవంబర్18 (యదార్థవాది) : నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతా బిడ్డా అని బీజెపి ఎంపి ధర్మపురి అర్వింద్‌ను ఉద్దేశించి టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హాటుగా హెచ్చరించారు. అద్గాలే లుగా మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎక్కడ నిలబిడ్డా వెంటపడి ఓడిస్తామని కూడా హెచ్చరించారు. మంచి,మర్యాద, మనన్న లేకుండా మాట్లాడుతున్న ఎంపీ ధర్మపురి అర్వింద్ తన పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తనపై అర్వింద్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున మండిపడ్డారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్న చందంగా బుద్ధి చెబుతామని అన్నారు.
నిజామాబాద్ అమాయకరంగా ఎంపీ అర్వింద్ ప్రవర్తన ఉందన్నారు. కాంగ్రెస్ మద్దతుతో యాక్సిడెంటలీగా అర్వింద్ గెలిచారని అన్నారు. అసెంబ్లీలోని శాసనసభాపక్ష కార్యాలయంలో మీడియాతో

మిగతా 2లో..

నేను గూండాలకు గూండాను... రౌడీలకు రౌడీని : బాబు

- కర్నూలులో బాబుకు నిరసన సెగ
- చంద్రబాబు గే బ్యాక్ అంటూ నినాదాలు
- జగన్‌కు తొత్తుగా మారిన పోలీస్ వ్యవస్థ
- తీవ్రంగా స్పందించిన టిడిపి అధినేత

కర్నూలు నవంబర్ 18 (యదార్థవాది) కర్నూలు పర్యటనలో ఉన్న టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబుకు నిరసన సెగ తగిలింది. కొండమంది చంద్రబాబు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దీంతో చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇదంతా వైసీపీ గూండాలు చేసే పనేనంటూ విరుచుకుపడ్డారు. అంతేకాదు ఎప్పుడూ విరక్తితో మాట్లాడే చంద్రబాబు కర్నూలు వేదికగా తీవ్ర పదజాలంతో వైసీపీపై విరుచుకుపడ్డారు. వైసీపీ గూండాలను బట్టలిప్పించి కొట్టిస్తానని..నాతో పెట్టుకుంటే అదే

మిగతా 2లో..

కవితను సంప్రదించింది ఎవరో తేల్చాలి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, 18 నవంబర్ (యదార్థవాది): రాష్ట్రంలో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల కలుషిత వాతావరణం సృష్టిస్తున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వాటాల్లో తేడాలతోనే బీజేపీ, టీఆర్ఎస్ మధ్య కొట్లాట జరుగుతోందన్నారు. ఇందుకోసమే బీజేపీ ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తుంది.. రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ, ఎన్ఐఎస్ఎ, పోలీసులతో దాడులు పాల్పడుతుంది అని మండిపడ్డారు. వివాదాల ముసుగులో 8 ఏళ్ల తప్పిదాలను తప్పించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడారు. "ఎమ్మెల్యేలకు ఎర కేసులో కేసీఆర్ వైఖరి హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికే అమ్ముడుపోయిన ఎమ్మెల్యేల మాటలు విని సీఎం కేసీఆర్ రాజకీయాలు చేస్తున్నారు. ఆ నలుగురు ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ పార్టీలోకి ఎలా వచ్చారో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఒకసారి అమ్ముడుపోయిన వాళ్లు మరోసారి అమ్ముడుపోలేరా? ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బీజేపీకి సంబంధం లేకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లింది? స్టే కోసం ఎందుకు ప్రయత్నించింది? బీజేపీలోకి రావాలని అడిగారని ఎమ్మెల్సీ కవిత ఈ రోజు పత్రికా సమావేశంలో అంగీకరించారు. ఈ ఘటనలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత స్టేట్మెంట్లను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నమోదు చేసుకోవాలి. కవితను పార్టీ ఫిరాయింపుల కోసం సంప్రదించింది ఎవరో తేల్చాలి. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని దర్యాప్తు చేయాలి" అని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. విచారణను కేవలం నలుగురు ఎమ్మెల్యేలకే పరిమితం చేస్తే కోర్టు ముందు సిట్ కూడా దోషిగా నిలబడాల్సి వస్తుందన్నారు.

కేంద్రంలోని ఈడీ, సీబీఐ, రాష్ట్ర ప్రభుత్వంలోని ఏసీబీ, ఎసీఐఎస్, పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో రాష్ట్రంలో ఎవ్వరూ కూడా స్వేచ్ఛగా నిద్రపోలేని పరిస్థితి నెలకొంది. 2004-14 మధ్య కాంగ్రెస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లు వ్యాపారులను, వ్యాపార సంస్థలను వేధించలేదు. పార్టీలు మారిన నేతలను కూడా వేధించలేదు. ఈరోజు మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

దళితబంధులో... ఎమ్మెల్యేల ప్రమేయం వద్దు : హైకోర్టు

హైకోర్టు తీర్పు అధికార పార్టీకి కనువిప్పు
కావాలి: ఉత్తమ్

హైదరాబాద్,నవంబర్18 (యదార్థవాది) దళిత బంధు పథకంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంపై శుక్రవారం కాంగ్రెస్ ఎంపీ, మాజీ టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ఎన్నికల చైర్మన్ మధుయాష్కీ లు ఓ

మిగతా 2లో..

రాహుల్‌కు బెదిరింపు లేఖ..?

జోడో యాత్ర రహదారిలో
స్వీట్ షాప్‌లో పదిని వెళ్లిన అగంతకులు

ముంబై,నవంబర్18 (యదార్థవాది) భారత్ జోడో యాత్రలో భాగంగా ఇండోర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ప్రాణహానికి సంబంధించి బెదిరింపులు వచ్చాయి. బాంబులతో చంపేస్తామంటూ బెదిరింపులు

మిగతా 2లో..

ఆస్తులను పెంచుకుంటున్న... ఉగ్ర మూకలు

- ప్రపంచ శాంతి భద్రతలకు ఉగ్రవాదంతో ముప్పు
- ఉగ్రవాదానికి ఆర్థిక సహాయం చేయడం ప్రమాదకరం
- నో మనీ ఫర్ టెర్రర్ అంతర్జాతీయ సదస్సులో అమిత్ షా

న్యూఢిల్లీ,నవంబర్18 (యదార్థవాది) :ప్రపంచ శాంతి భద్రతలకు ఉగ్రవాదం అత్యంత తీవ్రమైన ముప్పు అని కేంద్రహోం మంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రవాదాన్ని రక్షించడం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంతో సమానమని చెప్పారు. ఢిల్లీలో జరిగిన నో మనీ ఫర్ టెర్రర్ అంతర్జాతీయ సదస్సులో అమిత్ షా ప్రసంగించారు. ఉగ్రవాదం కంటే

మిగతా 2లో..

అరవింద్, కవిత మాటలు.. దాడుల బాట పట్టాయి

- ప్రగతిభవన్ ముట్టడికి బిజెవైఎం యత్నం
- బిజెపి కార్యాలయం ముట్టడికి తెరాస యత్నం
- ఎంపీ అర్వింద్ ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తల దాడి
- కవిత ఇంటి వద్ద బారీగా పోలీసుల మోహరింపు

హైదరాబాద్ నవంబర్18 (యదార్థవాది) : బీజేపీ ఎంపీ అర్వింద్, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. మాటలతో మొదలైన వివాదం, ఇళ్లపై దాడుల వరకు వెళ్లింది. ఉదయం ఎంపీ అర్వింద్ ఇంటిపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసి విధ్వంసం సృష్టించారు. అర్వింద్ ఇంటిపై దాడిని బీజేపీ నేతలు తీవ్రంగా ఖండిచారు.మరోవైపు అర్వింద్ ఇంటిపై దాడికి నిరసనగా బీజేపీ కార్యకర్తలు తెలంగాణ భవన్ ముట్టడికి బయల్దేరగా పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేశారు. బీజేవైఎం కార్యకర్తలు ప్రగతి భవన్ ను ముట్టడికి బయల్దేరారు. దీంతో పోలీసులు,బీజేవైఎం కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బీజేవైఎం ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రగతిభవన్ ముట్టడికి బయలుదేరిన బీజేవైఎం నేతలను బీజేపీ

మిగతా 2లో..



రికార్డు స్థాయిలో షిర్డీ సాయిబాబా ఆదాయం

ఏపీలోని తిరుమల తర్వాత దేశంలో పెద్దదిగా ఆదాయం అభికంగా ఉన్న ఆలయం మహారాష్ట్రలోని షిర్డి. కరోనా తరువాత షిర్డి సాయిబాబాకు రికార్డు స్థాయిలో పెద్దండీ కానుకలు వచ్చి చేరుతున్నాయి. గత ఏడాది అక్టోబర్ నుండి ఈ నవంబర్ వరకు బాబా సంస్థానానికి రూ.398 కోట్ల కానుకలు వచ్చాయని సాయి సంస్థాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాగ్యశ్రీ బనాయత్ వెల్లడించారు. సుమారు మూడు కోట్ల మంది భక్తులు ప్రపంచ దేశాల నుండే వచ్చినట్లు తెలిపారు.

ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారం కేసులో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌కు సిట్ నోటీసులు. ఈ నెల 21న హాజరుకావాలని సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసులు జారీ చేసిన సిట్. విచారణకు హాజరుకాకపోతే అరెస్ట్ చేస్తామని నోటీసులో తెలిపిన సిట్ అధికారులు.

హైదరాబాద్ (యదార్థవాది)

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

- తెలంగాణలో పెరిగిన ధాన్యం ఉత్పత్తులు
- ఆయిల్ పామ్ పండించేలా రైతులకు ప్రోత్సాహం
- తెలంగాణ పెట్టుబడులకు అనుకూలం : కెటిఆర్
- ఆయిల్ ప్రొడ్యూసర్స్ సమావేశంలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబర్18 (యదార్థవాది) : రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పెరిగిందని మంత్రి కేటీఆర్ అన్నారు. అయితే తెలంగాణ ధాన్యాన్ని కొనలేమని కేంద్రం చేతులెత్తేసిందని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రానున్న బదారేళ్లలో రైతులు ప్రత్యామ్నాయ పంటలతో లాభాలు గడిరచేలా చేస్తామని అన్నారు. హైదరాబాద్ లోని మాదాపూర్ నాలెడ్జ్ సిటీ రోడ్ ఐటీసీ కోహినూర్‌లో నెక్ ఆయిల్, ఆయిల్ సీడ్ రంగంపై గ్లోబల్

మిగతా 2లో..

నింగిలోకి దూసుకెళ్లిన... ప్రైవేట్ రాకెట్ ప్రయోగం

- ఇస్రో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం
- విజయవంతంతో సర్వత్రా హర్షాతిరేకం
- ప్రయోగాన్ని వీక్షించిన కేంద్రమంత్రి జితేంద్ర

నెల్లూరు,నవంబర్18 (యదార్థవాది) ఇస్రో మరో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి మొట్టమొదటిసారిగా తొలి ప్రైవేట్ రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించింది. విక్రమ్ ఎస్ రాకెట్ నింగిలోకి దూసుకుపోయింది. ఈ ప్రయోగం విజయవంతమైంది. నిప్పులు చిమ్ము కుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. విక్రమ్' ఎస్ రాకెట్ 6 మీటర్లు పొడవు, 543 కిలోల బరువు కలిగి ఉంది.హైదరాబాదుకు చెందిన స్కైరూట్

మిగతా 2లో..

కవితను సంప్రదించింది
ఎవరో తేల్చాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజాప్రతినిధుల పట్ల దారుణంగా ప్రవర్తిస్తున్నాయి. తమకు నచ్చని వారిని తుదముట్టించే విధంగా పరిస్థితులు కల్పిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పళ్ళచోప పడుతున్నాయి అని వ్యాఖ్యానించాడు. కీలకమైన రైతు రుణమాఫీ, పట్ట పాసు పుస్తకాలు, డబుల్ బెడ్రూమ్, ఫీజు రియింబర్స్ మెంట్, నిరుద్యోగ భృతి, మల్లన్న సాగర్, మిడ్ మానేరు ముంపు బాధితులు, డిండి ప్రాజెక్టు, ప్రభుత్వ ఉద్యోగుల భర్తీ వంటి నాలుగు చర్చ జరగక తిలేని అవేదన వ్యక్తం చేశారు. కేసులు ఉరీ, సీతిమ, ఎసిబి, ఎసిఎస్పి, పోలీసుల దాడులు, పార్టీ ఫిరాయింపులు, రిలీ లిక్కర్ స్కాం, ఎమ్మెల్యేల కొనుగోలు వంటి అనవసర అంశాల మాటున చర్చ జరగుతుంది. అందుకే ప్రజా సమస్యలపై కొట్లాడాలని కాంగ్రెస్ నిర్ణయించింది. రేపు జామ్ మీటింగ్ ద్వారా నాయకులందరితో చర్చించి త్వరలోనే కాంగ్రెస్ కార్యాచరణను ప్రకటిస్తాం. ముందుగా రైతు సమస్యలపై పోరాటం చేయాలనుకుంటున్నాం. డిసెంబర్ 7 నుంచి మొదలయ్యే పార్లమెంటు సమావేశాల్లో బలహీన వర్గాల పక్షాన.. పీసీసీ జనాభా లెక్కలు, వారికి దక్కాల్సిన నిధుల తదితర సమావేశాల్లో పోరాటం చేస్తామన్నారు.

కవితను పార్టీలోకి రావాలని బిజెపి ఆహ్వానించిందే తప్ప.. కాంగ్రెస్ కాదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశాన్ని లేవనెత్తిన ధర్మపురి అరవింద్ సమాధానం చెప్పాలి. విమర్శలకు ఏమేరులతోనే సమాధానం చెప్పాలి. అంతేకాని ప్రజాస్వామ్యంలో దాడులు సరికావు. రాష్ట్ర ప్రజలు తిరస్కరించారు కాబట్టే టిఆర్ఎస్ నేతలు దాడులకు తెగబడుతున్నారు. ఇటువంటి దాడులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం. దాడులు ఎవరూ చేసినా తప్పే అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

మొదటిపేజీ తరువాయి..

రౌండ్ టేబుల్ 2022 సమావేశం జరిగింది. ఇండియన్ వెజిటబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ' ఐపీఓఎ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి మెట్టుకు మళ్ళు అతిథిగా మంత్రులు కేటీఆర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పరిశ్రమల శాఖ మమ్మ కార్యదర్శి జయేష్ రంజన్, ఐపీఓఎ అధ్యక్షుడు సుధాకర్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అయిల్ ఉత్పత్తిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి హైదరాబాద్ వ్యాక్సిన్ క్యాపిటలేగా మారిందని మంత్రి కేటీఆర్ అన్నారు. టెక్నిసైన్స్ రంగంలో నగరం పురోగమిస్తున్నదని చెప్పారు. ప్రపంచ ప్రభుత్వ సంస్థలన్నీ హైదరాబాద్‌లో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాయని పెర్కొనిరచారు. టీఎస్ ఐపాస్ సరళీకరణ ఏర్పాటుకు అనుమతుల సులభతరం చేశామన్నారు. దేశంలో ఏడ్రదా రేవిన్‌ధిలాగా 15 రోజుల్లో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. అమెజాన్ క్యాంపస్ ఏర్పాటుకు 11 రోజుల్లోనే అన్నిరకాల పర్మిషన్లు ఇచ్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిస్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరమని చెప్పారు. ఎనిమిదేండ్లలో తెలంగాణలో గ్రీన్ కవర్ 24 శాతం పెరిగిందన్నారు. ఇకపోతే కార్యక్రమంలో వంట నూనెల రంగంలో సస్టెన్, స్వయం సమృద్ధి, రారలు, మార్కెటింగ్ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అయితే హిస్టెరికల్ ప్రదేశం హైదరాబాద్‌లో ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం సంతోషమని మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి మలేషియా, థాయిలాండ్ నుండి దెబిగేట్స్ వచ్చారన్న

ఆయన.. ఇక్కడి ప్రదేశాలు చూడాలని, పెట్టుబడులు పెట్టాలని కోరారు. తెలంగాణ యంగెస్ట్ స్టేట్ ఇన్ ఇండియా అన్న కేటీఆర్ ఎమిమిదేళ్లలో ఏంతో పురోగతి సాధించామని స్పష్టం చేశారు. ఇక్కడ నుండే 9 బిలియన్ డోస్ వ్యాక్సిన్ ప్రొడక్ట్స్ చేసి, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించామని కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్ వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ వరల్డ్ అని, వ్యాక్సిన్ సిటీ హబ్ గా హైదరాబాద్ అవతరించిందని తెలిపారు. సెకండ్ లార్జెస్ట్ క్యాంపస్ గా ఎన్నో మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్ ని ఎంచుకున్నాయన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సులభమైన పద్ధతులు అవలంబిస్తున్నామని చెప్పారు. ఆయిల్ ఉత్పత్తిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని, తెలంగాణలో మీకు అనుమతులు తప్పకుండా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మలేషియా, థాయిలాండ్ నుండి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. తెలంగాణలో ఎనిమిదేళ్లలో గ్రీన్ కవర్ 24 శాతం పెరిగిందన్నఆయన... వరల్డ్ లార్జెస్ట్ లిస్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం కేవలం నాలుగేళ్లలో పూర్తి చేశామని చెప్పారు. పామ్డీ ఉత్పత్తి పెరిగిందని, కేంద్రం తమ పామ్డీని కొనుగోలు చేయమని కోరితే ఎక్కేసిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. వరికి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామన్న ఆయన. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ ప్రాంతాల్లో పామాయిల్, చేరుకనగర, పొద్దుతిరుగుడు పంటల పరిశ్రమలకు అనుమతులమని చెప్పారు. వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, మహబూబ్ నగర్ గ్రౌండ్ నట్ కి అనుమతులమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అయిల్ పామ్ సాగుకు పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని వెల్లడించారు. తెలంగాణలో ఎక్కడికి పోయినా పచ్చని పంటలే కనిపిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో అయిల్ పంటల సాగుకు మనకు అన్ని వనరులు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అయిల్‌పామ్ సాగు రైతులను ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో అయిల్‌పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

నింగిలోకి దూసుకెళ్లిన... ప్రైవేట్ రాకెట్‌ప్రయోగం

మొదటిపేజీ తరువాయి

సంస్థ రూపొందించిన విక్రమ్ ఎస్ రాకెట్‌ను ఇస్రో ప్రయోగించి చింది. షార్ కేంద్రంలోని సొంచింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి శుక్రవారం ఉదయం 11.30 గంటల నుంచి 12 గంటల మధ్య ప్రయోగం జరిగింది. ఈ రాకెట్ మూడు కక్షమర్ పేలోడ్లతో అంతరిక్షంలోకి సాగింది. ప్రయోగ సమయం కేవలం 4నిమిషాల 50 సెకండ్లు. భూ ఉపరితలం నుంచి 103 కిలోమీటర్ల ఎత్తులోని నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. అక్కడి నుంచి ఉపగ్రహం భూమి మీద బంగాళాఖాతం సముద్రం వరకు తీసుకువచ్చేశాం రూపకల్పన చేశారు. భూమిపైకి తిరిగి వచ్చే సమయంలో గాలిలో రేణు, వాతావరణ పరిస్థితులు, తిరుగు ప్రయాణంలో వేగం వంటివి అంచనా వేయనున్నారు. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ విక్రమ్ ఎస్ రాకెట్‌ను అభివృద్ధి చేసింది. స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థను మాజీ శాస్త్రవేత్తలు ప్రారంభించారు. డా.విక్రమ్ సారాభాయ్‌కి నివాళిగా స్కైరూట్ ఆయన పేరు పెట్టింది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ మాట్లాడుతూ తొలి చిమ్మకు ప్రారంభం' అని నామకరణం చేసినట్లు తెలిపారు. విక్రమ్ ఎస్ రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రైవేట్ రాకెట్ ప్రయోగాల్లో ఇది అరంభమేనని సోమ్‌నాథ్ అన్నారు. మన అంతరిక్ష ప్రయోగాల్లో కొత్త అధ్యాయమిదని నాంది అని కేంద్రమంత్రి జితేంద్ర వ్యాఖ్యానించారు.ఈ ప్రయోగం విజయవంతమైనట్లు శాస్త్రవేత్తలు ప్రకటించారు. ప్రయోగాన్ని వీక్షించేందుకు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ హాజరయ్యారు. ఉదయం 12ద కేటీన ప్రయోగం చేయాల్సి ఉండగా వాతావరణం అనుకూలించకపోవడంతో నేటికి వాయిదా పడింది. విక్రమ్ ఎస్ రాకెట్.. సింగిల్ స్టేజ్ సబ్ ఆర్బిటల్ లాంచ్ వెహికల్ కావడం ప్రత్యేకత. ఈ రాకెట్ మూడు పేలోడ్‌లను అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. ఈ రాకెట్ కు విక్రమ్‌ఎస్ అని నామకరణం చేశారు. హైదరాబాద్ కు చెందిన స్కైరూట్ సంస్థ పిరోస్సెస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ. విక్రమ్ 'ఎస్ అర్బిటల్(ప్రిక్షిస్) ఈ ప్రైవేటు రాకెట్‌ను రూపొందించాయి. సింగపూర్, ఇండోనేషియాకు చెందిన విద్యార్థులు విక్రమ్‌ఎస్ ను అభివృద్ధి చేశారు. వచ్చే ఏడాది ప్రయోగం చదివుతున్న విక్రమ్ 1 అర్బిటల్ వాహనంలో ఉపయోగించే 80రాకు సాంకేతికతలను ధృవీకరించడంలో ఈ ప్రైవేటు రాకెట్ ఉపయోగపడనుంది. ఇది మూడు కక్షమర్ పేలోడ్‌లను కలిగి ఉంటుంది.

ఆస్తులను పెంచుకుంటున్న...
ఉగ్ర మూకలు

మొదటిపేజీ తరువాయి..

ఉగ్రవాదానికి ఆర్థిక సహాయం చేయడం చాలా ప్రమాదకరమని తెలిపారు. ఉగ్రవాదులు, ఉగ్రవాద సంస్థలు బిట్కాయిన్‌ను ఉపయోగించుకొని సైబర్, ఆర్థిక నేరాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా ఉగ్రవాదులు వర్చువల్ ఆస్తులను పెంచుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఉగ్రవాదులు ప్రపంచంలో హింసను వ్యాప్తి చేసేందుకు, యువతను తమవైపు ఆకర్షిత్తున్నారని అమిత్ షా అన్నారు. అందుకు. ఆర్థిక వనరుల బలోపేతం కోసం నిరంతరం కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారని చెప్పారు. ఉగ్రకార్యకలాపాలకు సంబంధించిన సమాచారం బయటకు రాకుండా డార్క్‌నెట్‌ను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాదం ప్రపంచ శాంతికి, భద్రతకు తీవ్రమైన ముప్పుగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని సమర్థించే దేశ భద్రతా నిర్వాణాన్ని, చట్టపరమైన, అర్థికపరమైన వ్యవస్థల్ని బలోపేతం చేయడంలో గణనీయమైన పురోగతి సాధించామని అమిత్ షా చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ సహా ఉగ్రమూకలకు సంధ్రధామాలుగా నిలుస్తున్న.. పలు దేశాల తీరును తీవ్రంగా ఎండగట్టారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పాన్ని అర్థంకొనేందుకు ప్రయత్నిస్తున్న దేశాలు.. కొన్ని ఉదాహరణలు పరోక్షంగా మండిపడ్డారు. ఉగ్రవాదుల లక్ష్యాలు, కుట్రలను సమర్థంగా అర్థంకొనేందుకు ప్రపంచ దేశాలన్నీ నమ్మిన భావ్యతతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అమిత్ షా చెప్పారు.

దళితబంధులో... ఎమ్మెల్యేల
ప్రమేయం వద్దు : హైకోర్టు

మొదటిపేజీ తరువాయి..

ప్రకటన విడుదల చేశారు. స్థానిక టీఆర్ఎస్ ఎమ్మెల్యేల చొక బాధు రాజకీయ లాభాల కోసం దళిత బంధు పథకాలను దుర్వినియోగం చేస్తున్నారని నారు పేర్కొన్నారు. ఇప్పుడు హైకోర్టు దళిత బంధు కోసం ఎమ్మెల్యేల సిఫారసు అవసరం లేదని స్పష్టం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన కమిటీ మాత్రమే దరఖాస్తులను పరిశీలించాలని సూచించిందని నారు చెప్పారు. టిఆర్ఎస్ పార్టీలో సభ్యులు కానందున దళిత బంధు పథకం కోసం వరంగల్ జిల్లా కలెక్టర్ దరఖాస్తును పరిగణలోకి తీసుకోలేదని ఫిర్యాదుతో జన్నూ నూతన్ బాబు, మరో ముగురు హైకోర్టును సంప్రదించినట్లు నారు చెప్పారు. కమిటీలు తప్పనిసరిగా అధికారులను మాత్రమే కలిగి ఉండాలని, ఇప్పుడు ఉన్నట్లుగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉండకూడదని నారు సూచించారు. పిటిషనర్లు తాము విద్యా వంతులమని, నిరుద్యోగులమని తమ పథకం కింద అర్హత సహాయం పొందడానికి అర్హులని అన్నారు. ఈ విషయమై నారు హైకోర్టులో పిటిషన్ వేయగా అది పరిశీలించిన శరువాత జస్టిస్ పీ నూరవి దేవి పిటిషనర్ల కోరుల తేనుల దరఖాస్తులను ప్రాధాన్యతకు అనుగుణంగా క్రమీకరిస్తూ, పరిశీలన కోసం తగిన కమిటీకి సూచించాలని ఆదేశించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే సిఫారసు లేనప్పుడు దళిత బంధు దరఖాస్తులను నిరాకరించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయంతో ఎగ్రికల్చరిస్ట్ ను సయింభంధించారికి పాలక పార్టీ ఎలా ప్రయత్నిస్తుందో బహిర్గతం చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇంకా చాలా మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు టీఆర్ఎస్ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ సిబంధనలకు ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వడం లేదని అన్నారు. కొందరు ఐఎఎస్ అధికారులు కేసీఆర్ కు పాదాభివందనం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇటీవల హెల్త్ డైరెక్టర్ జి. శ్రీనివాస్ రావు సీఎం కేసీఆర్ కు పాదాభివందనం చేసారని.. అలాంటి అధికారులు తమ పనిని నిజాయితీగా పారదర్శకంగా చేయలేరని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. దళిత బంధు లబ్ధిదారులను ఎనుకకోవడానికి గ్రామ సభకు అధికారం ఇవ్వాలనే డిమాండ్ ను ఆయన ఫనరుత్థాటించారు. 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు..

నేను గూండాలకు గూండాను... రౌడీలకు రౌడీని : బాబు

మొదటిపేజీ తరువాయి..

వారికి చివరి రోజు అవుతుంది అంటూ నిరసనకారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.40 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఎన్నో చూశాను.. టీడీపీ పోలుకు.కార్యక్రమాలకు జనం సూచి వస్తున్న మంచి స్పందన చూసి తట్టుకోలేక వైసీపీ నేతలు గూండాలతో తనను రెచ్చగొట్టటానికి యత్నిస్తున్నారని అన్నారు.జిల్లా టీడీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. చంద్రబాబు గో బ్యాక్ అంటూ లాయర్లు, వైసీపీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ అందోళనకు దిగారు. పోలీగా టీడీపీ శ్రేణులు కూడా నిరసన చేపట్టారు. దీంతో ఇరు వర్గాలను పోలీసులు అడ్డుకున్నారు. కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్ష వద్ద ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు వచ్చిన చంద్రబాబును లాయర్లు, వైసీపీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అందోళనకారులపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నేను రౌడీలకు రౌడీని.. గూండాలకు గూండాను.. ప్రజలకు తప్ప మరెవ్వరికీ భయపడను.. వైసీపీ నేతలు అబద్ధాలు చెప్పడం మానుకోవాలి' అంటూ చంద్రబాబు హెచ్చరిక వ్యాఖ్యానించారు. సీఎం జగన్‌రెడ్డి మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని, వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ తప్పనిసరి దాడి చేయాలనుకుంటోందని చంద్రబాబు మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలకు తాను కనుసైగ చేస్తే మీరు చిత్తు చిత్తు అవుతారని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీలో అమరావతిని రాజధానిగా చేస్తామంటే జగన్ ఒప్పుకున్న విషయాన్ని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. టీడీపీ పోలుకు వచ్చే జనప్రభంజనాన్ని చూసి వైసీపీ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అందుకే తనపై

దాడులు చేయిస్తున్నారని అన్నారు. టీడీపీ కార్యకర్తలు సహనంతో వ్యవహరిస్తున్నారని కానీ వారే కన్నుతో చేస్తే వైసీపీ నేతలు తోకముడిచి పారిపోతారని అన్నారు. నన్ను చేతలతో..మాటలతో వైసీపీ నేతలు రెచ్చగొడుతున్నారని నన్ను రెచ్చగొడితే వాళ్ల పతనం వారే కొని తెచ్చుకోవడమేనన్నారు. అసహనమైతే మరో నాలుగు రోజులు కర్నూలులోనే ఉండి అందరి సంగతి తేలేస్తే వెళ్లానంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. వైసీపీ కార్యకర్తలు నాపై పిరుచుకుపడుకుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారని.. కర్నూలు ఎస్పీకి ఐపీఎస్ రందగ అనీ.. ఏపీలో ఐపీఎస్ వ్యవస్థ జగన్ కు ఊడిగం చేస్తోందంటూ విమర్శించారు. 40 ఏళ్లలో కర్నూలుకు చాలాసార్లు వచ్చానని కానీ ఎప్పుడూ తేనంత స్పందన ఇప్పుడు వచ్చిందని ఆస్పందన చూసి వైసీపీ భయించలేక గూండాలను నాపై ఉసిగొలిపిందని అన్నారు. నేను ఎవ్వరికి భయపడ నని..నా జోలికి వచ్చినా నా కార్యకర్తల జోలికి వచ్చినా వైసీపీ గూండాలని బట్టలిప్పించి కొట్టిస్తా నంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏపీలో పోలీస్ వ్యవస్థ హర్రిగా నాశనమైందని వైసీపీ ప్రభుత్వానికి మాత్రమే ఊలేగం చేస్తూ పోలీసులు వ్యవస్థకే తలవంపులు తెస్తున్నారని ఇది సరైంది కాదన్నారు చంద్రబాబు. చంద్రబాబును అడ్డుకోవటానికి కొంతమంది చంద్రబాబు గో బ్యాక్ అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. దీంతో చంద్రబాబు బస చేసిన మౌర్య ఇన్ హోటల్ వద్దా.టీడీపీ అఫీస వద్ద తీవ్ర ఉద్రిక్త చోటు చేసుకుంది. చంద్రబాబు బస హోటల్ వద్ద న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికేంద్రీకరణపై చంద్రబాబు వైఖరి ఏంటో చెప్పాలంటూటి మాండ్ చేశారు. వికేంద్రీకరణ గురించి నన్ను ప్రశ్నించేముందు జాగ్రత్తగా విసండ్ కర్నూలులో హైకోర్టు బెంచ్ పెట్టాలని నేనే ప్రతిపాదించానని స్పష్టంచేశారు. ఈ విషయంపై జగన్ ఎప్పుడైనా మాట్లాడారా? కర్నూలులో హైకోర్టు బెంచ్ పెట్టాలని ఎప్పుడైనా అడిగారా? ఆ దిశగా ఎప్పుడైనా యత్నించారా? అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా అమరావతే రాజధాని అని జగన్ చెప్పలేరా? అని మీకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. ఇదంతా తెలిసే ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. నిరసనకారులు మునిగలో ఉన్న వైసీపీ గూండాలు గుర్తు పెట్టుకోండి మిమ్మల్ని బట్టలిప్పించి కొట్టిస్తా.తరిమి తరిమి కొట్టిస్తానంటూ హెచ్చరించారు చంద్రబాబు. జగన్ దాదాపు నాలుగేళ్ల పాలనలో ఒక్కరూపాయి అయినా కర్నూలుకు ఖర్చుపెట్టారా? ఖర్చు పెట్టాడని మీరు చెప్పగలరా? అంటూ సూటిగా ప్రశ్నించారు. నాకు వ్యతరేకంగా నినాదాలు చేసే వైసీపీ గూండాలు రాయలసీమను ట్రోహ చేసిన వారేనని కర్నూలు జిల్లాలోనే ఒక్కరూపాయి అయినా కర్నూలుకు ఖర్చుపెట్టారా? అని ప్రశ్నించారు. వికేంద్రీకరణ గురించి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కర్నూలు జిల్లా ప్రజలు త్యాగం చేశారని అన్నారు. ఇప్పుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం కర్నూలు జిల్లా ప్రజలు త్యాగం చేయాల

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్

హైదరాబాద్, 18 నవంబర్ (యుద్ధవాది): ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్, కొమ్మినేని శ్రీనివాస రావు, ఈరోజు హైదరాబాద్ లోని, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, అల్లం నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జర్నలిస్ట్ ల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, అల్లం నారాయణ వివరంగా ఆంధ్రప్రదేశ్ అకాడమీ చైర్మన్ కి తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి అకాడమీ నిర్వహించిన శిక్షణ తరగతులు, సెమినార్లు ఇతర కార్యక్రమాలు తెలిపి, మీడియా అకాడమీ ప్రచురణలు, ఇతర వివరాల నోట్ అందజేశారు. ఇద్దరు చైర్మన్లు ఒకరొకరు శాలువాతో సత్కరించారు. తెలంగాణ అకాడమీ సెక్రటరీ, నాగులపల్లి వెంకటేశ్వర రావు, ఇరు అకాడమీల సిబ్బంది పాల్గొన్నారు.

మధిరలో పర్యటించిన మాజీ ఎంపీ

మధిర, నవంబర్ 18 (యుద్ధవాది) : టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,అమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధిర, ఎర్రుపాలెం మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్నారు.తన సందర్శనం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఎర్రుపాలెం మండలంలో జమలాపురం, నర్సింహాపురం,వెంకటాపురం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారిని పరామర్శించి ఓదార్చారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొని పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఈ పర్యటనలో పాల్గొనలేది వెంట టీసీసీసీ డైరెక్టర్లు తుళ్ళూరి బ్రహ్మయ్య, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, డాక్టర్ కోట రాంబాబు, సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి, ఎర్రుపాలెం జెడ్పీటీసీ శీలం కవిత, దేవిశెట్టి రంగారావు, చెరుకూరి నాగార్జున, తమ్మారావు బ్రహ్మాయ్య తదితరులు ఉన్నారు.

దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు

రామడుగు, నవంబర్ 18 (యుద్ధవాది) : తెలంగాణ ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ తరపున దివ్యాంగులుగా పుట్టిన పిల్లలకు పుట్టిన నుండి 16 సంవత్సరాల వయసు పిల్లలకు ప్రత్యేక ఉపకరణాలు అందించేందుకు ఈనెల 21న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ధన్లర్ వాడి పాఠశాల గీతాభవన్ (ప్రకృతిఫిలో) నిర్వారుణ శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. అర్హత గల దివ్యాంగ పిల్లలు వీల్ చైర్, కృత్రిమ అవయవాలు, త్రి సైకిల్, చేతికర్రలతో పాటు రోలేటర్ మొదలగు ఉపకరణాలను నిర్వారించిన తదుపరి అర్హులకు అందించనున్నట్లు తెలిపారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి తెలిపారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాగం

భమ్మం, నవంబర్ 18 (యుద్ధవాది) : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా బాగం హేమంతరావు ఎంపికయ్యారు. హైదరాబాద్ లో మూడు రోజుల పాటు జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాలలో ఈ ఎన్నిక జరిగింది. భమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముత్తాపురం గ్రామంలో జన్మించిన బాగం హేమంతరావు విద్యార్థి దశ నుంచి చురుకైన కార్యకర్తగా పేరొందారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షులుగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారు. సిపిఐ భమ్మం జిల్లా కార్యదర్శిగా 12 సంవత్సరాల పాటు పనిచేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేస్తున్న హేమంతరావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ విస్తరణ, బలోపేతమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా తనిఖీలు

నారాయణపేట, నవంబర్ 18 (యుద్ధవాది) : నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ తనిఖీలలో భాగంగా ప్రతి ఒక్కరూ వాహనాలకు ఆర్సి లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సీట్ బెల్టు, హెల్మెట్ ధరించాలని వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని పరిమిత వేగంలో వాహనాలు నడపాలని వాహనదారులకు తెలిపారు.

విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అసెంబ్లీకి అంగీకరించకుండే.. కడప ఎంపీగా పోటీ చేసేందుకు సునీతను ఒప్పిస్తున్నట్లు తెలుస్తోంది. అవినాష్ పైన పోటీ చేయాలని సూచిస్తున్నారని చెబుతున్నారు. సునీతను ఎంపీగా బరిలోకి దించితే పులివెందుల నుంచి బిటెక్ రవి పోటీ చేస్తారని.. దీపక్ నిమిషంలో సునీత అసెంబ్లీకి అంగీకరిస్తే బిటెక్ రవికి ప్రత్యామ్నాయ సీటు వైపు ఆలోచన ఉంటుందని సమాచారం.

పులివెందుల లేదా కడప ఎంపీగా ఛాన్స్..

సునీత స్వయంగా బరిలోకి దిగుతారా.. లేక, తన కుటుంబం నుంచి మరొకరికి టీడీపీ నుంచి పోటీ చేసేలా ప్రతిపాదన చేస్తారా అనేది మాత్రమే తేలాల్సి ఉందని చెబుతున్నారు. గతంలోనే సునీతకు టీడీపీ నుంచి అవకాశం వచ్చిన విషయాన్ని వైసీపీ ముఖ్య నేతలు స్పైతం నిర్ధారించారు. కానీ, సునీత ఆటువంటి నిర్ణయం తీసుకుంటూనే తాము భావించటం లేదని చెప్పుకొచ్చారు. అయితే, వివేకా హత్య కేసులో న్యాయ పోరాటం చేస్తున్న సునీతతో టీడీపీకి చెందిన ఒక ముఖ్య నేత సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు సమాచారం. దీంతో ఇప్పుడు సునీత పైనల్ నిర్ణయం ఎలావేది ఏపీ రాజకీయాల్లో ఉత్కంఠను పెంచుతోంది.

టీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమం

మాజీ ఎంపీపీ,టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్

రామచంద్రపురం, నవంబర్ 18 (యుద్ధవాది) : ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మార్గదర్శకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గంలోని కార్మికుల సంక్షేమానికి టీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అండగా నిలుస్తోందని కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినీ ఇండియా గా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన పారిశ్రామిక విధానం మూలంగా పెద్ద ఎత్తున నూతన పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు.ఇటీవల మూసి చేయబడ్డ విశాఖ ఇండస్ట్రీస్ ఇంపీరియల్ గార్మెంట్స్ పరిశ్రమ కార్మికులకు యాజమాన్యంతో చర్చించి మెరుగైన సమ్మతిపోరం చెల్లించడం జరిగిందని తెలిపారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల విశాఖ ఇండస్ట్రీస్ కార్మికులకు చట్ట ప్రకారంగా రావలసిన 5 లక్షల రూపాయల బెనిఫిట్స్ తో పాటు అదనంగా ఒక్కొక్కరికి మరో 10 లక్షల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. పటాన్ చెరులోని ఇంపీరియల్ గార్మెంట్స్ పరిశ్రమలో శాశ్వత కార్మికులుగా పనిచేసిన 156 మంది కార్మికులకు వారు పనిచేసిన సంవత్సరానికి 22 వేల రూపాయల చొప్పున అదనంగా 3 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు ఇప్పించడం జరిగిందని తెలిపారు.నూతన పరిశ్రమల్లోనూ స్థానికులకే ఉద్యోగ అవకాశాలు అందించేలా యాజమాన్యాలకు సైతం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.కార్మిక పక్షపాతిగా పేరుందిన ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వంలో నియోజకవర్గ కార్మికులకు ఎల్లప్పుడూ టీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం అండగా ఉంటుందని తెలిపారు.

ఎంపీ ధర్మపురి అరవింద్ నివాసంపై..

దాడిని ఖండించిన ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు

ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి

ఆర్మూర్, నవంబర్ 18 (యుద్ధవాది) : నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ని రాజకీయంగా ఎదుర్కోలేక కేసీఆర్ కుమార్తె తన అనుచరులను అరవింద్ ఇంటిపైకి ఉసిగొల్పి దాడి చేయించడం దుర్మార్గం. ఈ చర్యను ఆర్మూర్ నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక పార్లమెంట్ సభ్యుని ఇంటి పై, వారి కుటుంబ సభ్యులపై దాడులకు దిగడం లాంటి చర్యలు కేవలం కేసీఆర్ ప్రభుత్వానికి మాత్రమే చెల్లుతుంది. ఎమ్మెల్సీ కవిత కు నిజంగా దిక్కున్నచో ఢంటే ఎంపీ అరవింద్ గారు చేసిన ఆరోపణలు నిజం కాదని నిరూపించుకోవాలి తప్ప ఇలా ఇలాంటి నీచమైన చర్యలకు పూనుకోకూడదు. భౌతిక దాడులకు దిగడమే రాజకీయం అనుకుంటే మేం సిలుపుపుస్తే లక్షల్లో కార్యకర్తలు కదులుతారు. ఆ కార్యకర్తల ఆగ్రహావేశాలు తట్టుకోగల మీ టీఆర్ఎస్ ప్రభుత్వ తరం కాదు. ఇప్పటికైనా టీఆర్ఎస్ నాయకులు, వారి కార్యకర్తలు బుద్ధి తెచ్చుకొని హుందాగా వ్యవహరించండి. మేమూ, మా కార్యకర్తలు మీలాగే భౌతిక దాడులకు దిగితే ఒక్క టీఆర్ఎస్ నాయకుడు బయట తిరగడు. ఖబర్దార్.

మల్లాపూర్ లో.. మంత్రి కొప్పుల పర్యటన..

నూతన గోదాం నిర్మాణానికి భూమి పూజ

మహిళలకు కుట్టు మిషన్లు అందజేత

ధర్మారం, నవంబర్ 18 (యుద్ధవాది) : ధర్మారం మండలం మల్లాపూర్, పత్తిపాక గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పర్యటించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పత్తిపాక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ గ్రామంలో నూతన గోదాం నిర్మాణం కొరకు మంత్రి పూలు చేసి,కొబ్బరికాయ కొట్టి,భూమి పూజ చేసి,శిలాఫలకాన్ని ప్రారంభించారు. మల్లాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఎస్సీ మహిళలకు 68 మందికి కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నూతనంగా గోదాములనే 25 లక్షల వ్యయంతో గోదాములను నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులకు గోదాములు ఎంతో ఉప యోగపడతాయని అన్నారు.రైతులకు ఎరువులు మందులు అన్ని రకాల వరి ధాన్యాలు గోదాంలో నమకూర్చుకోవచ్చని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్లు తీసుకున్న మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంత దోహద పడతాయని అన్నారు. అనంతరం పత్తిపాక గ్రామంలో పర్యటించి 50లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కాలనీ ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ కార్యక్రమం సమావేశంలో పాల్గొని ఎస్సీ కాలనీలోని పలు అభివృద్ధి కోసం పలు సమస్యలు ప్రజల ద్వారా తెలుసుకొని ప్రజలు చెప్పిన సమస్యలను త్వరలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని సుమారు 300 మంది యువకులు ఉన్నారని గ్రామంలో లైబ్రరీ తో పాటు ఓపెన్ జిమ్నూను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. ఎస్సీ కాలనీ మహిళలు కుట్టు మిషన్లు కావాలని కోరగా గ్రామంలోని కుట్టు మిషన్లు శిక్షణ ఇప్పించి అనంతరం కుట్టుమిషన్లు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ బలరాం రెడ్డి,జడ్పిటిసి పుస్కూర్ పద్మజ జితేందర్ రావు,సహకార సంఘాల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాం రెడ్డి, పత్తిపాక సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, ధర్మారం ఏఎంసీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ధర్మారం ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, వరంగల్ డీసీసీ ఏరుబు కిషోర్ కుమార్, ఎంపీటీసీలు ఫోరం అధ్యక్షుడు మిట్ట తిరుపతి, మల్లాపూర్ పత్తిపాక గ్రామాల సర్పంచులు గంధం వరలక్ష్మి నారాయణ, సర్పంచ్ బద్దం సజాత రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బందారి శ్రీనివాస్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గూడూరు లక్ష్మణ్, డైరెక్టర్లు మైస్నేని వెంకటేశ్వరరావు, బద్దం లింగారెడ్డి, గుండ సత్యనారాయణరెడ్డి, తెరాస మండల శాఖ అధ్యక్షుడు రాచారి శ్రీధర్, ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మంద శ్రీనివాస్, తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు కటికనపల్లి సురేష్, గ్రామ కార్యదర్శి సంజీవ్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, కోఆప్షన్ సభ్యులు, డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు తెరాస నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

అతీర్వర్వించడం జరిగింది. ఈ వేడుకలో కో- ఆప్షన్ మెంబరు ఆదం షఫీ తదితరులు పాల్గొన్నారు.

-నాగారం, నవంబర్ 18 (యుద్ధవాది)

రహదారుల అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు

మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు

కీసర, నవంబరు 18 (యుద్ధవాది) : నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాగారం మున్సిపల్ పరిధిలోని వార్డులలోని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కావాల్సిన బడ్జెట్ కోసం శుక్రవారం మేడ్చల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు సు మర్మాపూర్వకంగా కలవడం జరిగింది. అంతరం నాగారం పురపాలక సంఘం అభివృద్ధి కోసం పెద్ద మనసుతో సహకరించి నాగారం మున్సిపల్ అభివృద్ధి పనుల కోసం బడ్జెట్ కేటాయించమని అడగడం జరిగింది. అందుకు వెంటనే స్పందించి నాగారం పట్టణ అభివృద్ధికి తన వంతుగా సీసీ రోడ్లు నిర్మాణ పనులకు రూ.10 లక్షల రూపాయల తక్షణమే మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శంబీ పూర్ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు

ఆలూర్, నవంబర్ 18(యుద్ధవాది) : ఆలూర్ లో అతి ప్రసిద్ధి గాంచిన వరరక్త శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిగాయి. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ వ్యవస్థాపకులు నిర్వాహకులు డాక్టర్ మోహన్రావు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో దర్బార్ సేవ సువర్ణ పుష్పార్చన మరకత లక్ష్మీ గణపతి ఒడిగండి సేవ తదితర ప్రత్యేక పూజలు జరిగాయి. పక్షోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక హెవామలు, పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పూజ లో పాల్గొనదలచిన వారు తమ గోత్రనామాలతో ముందుగానే ఆలయంలో వారి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం ఉదయం నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు పరమ హంస జగద్గురువు శ్రీశ్రీశ్రీ అధిశంకరాచార్య అర్చిత మహా సుదిక్ష లింగానికి, ఏకాదశ రుద్రాభిషేకాలు రుద్ర హెవామము జరుగుతాయని చెప్పారు.అన్నం పరబ్రహ్మ సుధూరమనని అన్న ప్రసాద విరాళాలు పన్ను రూపేణా గాని, నగదు రూపేణా గాని ఆలయంలో చెల్లించవచ్చని గాని ఆయన భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గీత ప్రియ భక్తులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

గార్ల, నవంబర్ 18 (యుద్ధవాది) : ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా గార్ల మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం దోమల నివారణకు పంచాయితీ సిబ్బందితో సర్పంచ్ అశ్మీర బచ్చిలాల్ ఫాగింగ్ నిర్వహణను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పంచాయతీ పరిధిలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పంచాయితీకి సహకరించాలన్నారు. మురుగు నీరు నిలువ ఉండకుండా, వెత్తచెరారం రోడ్డపై చేయకుండా పంచాయితీ సిబ్బంది ట్రాలీలను వినియోగించుకొని స్వచ్ఛతను పాటించాలని కోరారు. పంచాయితీ పరిధి 14 వార్డులలో దోమల నివారణ కొరకు ఫాగింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దోమతెరలను ఉపయోగించి దోమల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, వార్డు సభ్యులు, పల్లెపంగు నాగరాజు తోటిటి శ్రీనివాస్ అనిల్ పంచాయితీ సిబ్బంది (స్వీమ్, సైజాద్, తదితరులుఉన్నారు.

మత గురువు... మహబూబ్ అలీ మృతి

నారాయణపేట, నవంబర్ 18 (యుద్ధవాది): ఊట్కూర్ మండల కేంద్రంలోని చిన్న పోర్ల గ్రామంలో శుక్రవారం మత గురు కె మహబూబ్ అలీ 69 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి గ్రామంలో సూచనలు సలహాలు ఇచ్చే గురువు మృతితో గ్రామంలోని ఆయన శిష్యులు కన్నీటితో వీడకలు అంతిక్రియలు గ్రామంలోని ప్రతి కుటుంబ వారు పట్టువస్త్రాలు గ్రామాల ప్రజలు అంతిమ యాత్రలో పాల్గొన్నారు మైనార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ మొహమ్మద్ భాగం మాట్లాడుతూ ప్రతి వ్యక్తికో దేవుడూ పంపకరించే గురువు మన నుంచి దూరమయ్యారు. గ్రామంలోని ప్రతి వ్యక్తి గుండెల్లో మహా బూ అలీ ఉంటూనే కంట తడి పెట్టుకున్నారు భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలగాలని అభిమానులు ప్రార్థించారు.

నిజామాబాద్ టీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ గూండాలు చేసిన దాడులు హేయమైన చర్యగు నిరసిస్తూ టిఆర్ఎస్ కు వ్యతిరేకంగా బంజారాహిల్స్ జోరస్తా ఫ్రమ్డ్ హోటల్ వద్ద టీజేఎంసి అధ్యక్షులు కొండే మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసిన టీజేపి నేతలు.నరేష్ యాదవ్ గోపాల్ కృష్ణగౌడ్ శేఖర్ మురిరాజ్ యాదగిరి వెంకటేష్ విష్ణు మహేష్ గణేష్ పాల్గొన్నారు.

-రాజేంద్రనగర్, నవంబర్ 18 (యదార్థవాది)

అడ్డా కాకపోయినా అడ్డంగా ఆటోలు

రాజేంద్రనగర్, నవంబర్ 18 (యదార్థవాది) : రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ సీఏ నర్సింహారావు ఎక్స్ట్రిన్ హైనే పిల్లర్ నెంబర్ 143 వద్ద తరచు ప్రమాదాలు నోటుచేసుకుంటున్నాయని స్థానిక టిజేపి నేత సాయియాదవ్ చెప్పారు. స్థానికుల పిర్యాదు మేరకు రాజేంద్రనగర్ బస్ డిపో మ్యానేజర్ సానుకూలంగా స్పందించి బస్సులు బస్టాప్ వద్ద ఆగే విధంగా కంట్రోలర్ సు ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బంది తగ్గించారను అయితే రోడ్ దాటుతున్న పాదచారులు బస్టాప్ వరకు వెళ్లకుండా రోడ్ దాటకముందే ఆటోలను తెచ్చి నడిరోడ్డులో నిలుపుతు ట్రాఫిక్ పాదచారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని తెలిపారు. స్థానికులు ఎంత చెప్పినా ఆటోవాలాలు వినకుండా మొండిగా రోడ్డుమధ్యలో ఆటోలు నిలూపుతు ఆటోస్టాండ్ కాకపోయినా పిల్లర్ నెంబర్ 143 వద్ద ఆటోలు నీలుపుతు ప్రజలకు స్థానికులకు తీవ్ర అంతరాయన్ని కలిగిస్తున్నారని వాపోతున్నారు. పరిస్థితిపై రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు దొరవ తీసుకుని అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 143 దొరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి రోడ్డుపై తప్పుడు పార్కింగ్ చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నవారిపై చాలన్ను లేదా కఠినశిక్ష వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకున్నారు.

అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ

రాజేంద్రనగర్, నవంబర్ 18 (యదార్థవాది) : ఎలాంటి ఆధారం లేకుండా రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యులకు అందగా నిలుస్తున్న పెంద్యాల సాయిమాలిక్. రాజేంద్రనగర్ సర్కిల్ బస్సిలాల్ వాస్తవ్యులైన సంఘ సేవకుడు కీశే,పెంద్యాల శ్రీనివాస్ జయంతిని పురస్కరించుకొని గురువారం రాత్రి శ్రీనివాస సేవాసమితి ఆధ్వర్యంలో రోడ్డుపక్కన నిద్రిస్తూ చలికి వణుకుతూ జీవనం సాగిస్తున్న వారికి దుప్పట్లను పంపిణీ చేశారు ఆసంస్థ చైర్మన్ పెంద్యాల సాయిమాలిక్ కో-చైర్మన్ పెంద్యాల అరిత్మల్. రాజేంద్రనగర్ సర్కిల్ అరాంఘర్ నుండి మెహదిపట్నం దొరస్తా వరకు రోడ్డు కిరువైపుల నిద్రిస్తున్న వారికి దుప్పట్లను అందజేసి మానవత్వం చాటుకున్నారు. వెంకట్ సాయినాథ్ దినేష్ సాయికిరణ్ సుజిత్ సన్నీ మల్లేష్ రాహుల్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

అరవింద్ ఇంటిపై దాడులకు ఖండన

రాజేంద్రనగర్, నవంబర్ 18 (యదార్థవాది) : ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపైన కెసిఆర్ కెటిఆర్ కవిత కనుసైగల్లో జరిపించిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు బుక్క వేణుగోపాల్ అన్నారు.రాష్ట్ర టిజెపిలో టీనీల ఎదురుగల సహించలేక కెసిఆర్ బిడ్డ కల్వకుంట్ల కవితపై గెలిచిన ధర్మపురి అరవింద్ పై అదుగడుగునా దాడులు చెపుతున్నారని ఆరోపించిన బుక్క వేణుగోపాల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు ఎవరు కూడా కెసిఆర్ కు ఎదురు నిలబడొద్దనే కెసిఆర్ కెటిఆర్ కవితకు ఉన్న విపరీత కులహంకారాన్ని రాష్ట్రంలో ప్రతి టీసీ ఎస్సి ఎస్టీ బిడ్డ గ్రహించాల్సిన అవసరం ఉన్నదన్నారు.

గుండె పోటుతో రత్నయ్య మృతి



ధర్మారం, నవంబర్ 18 (యదార్థవాది) : ధర్మారం మండలంలోని కమ్మర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షులు దాసరి స్వామి తండ్రి దాసరి రత్నయ్య అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడు.కమ్మర్ ఖాన్ పేట గ్రామంలో విషాదా ఛాయలు నెలకొన్నాయి.

రెడ్యానాయక్ తోనే నియోజకవర్గ అభివృద్ధి

డోర్నకల్, నవంబర్ 18 (యదార్థవాది) : నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్ తోనే సాధ్యమని, మండల అభివృద్ధి కోసం మూడు కోట్ల రూపాయలతో రోడ్డు, మున్సిపాలిటీ కేంద్రంలో అగ్ని మాపక కేంద్రాన్ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు ధన్యవాదాలు తెలిపిన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నున్న వెంకటరమణ, శు క్రవారం మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రమణ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తూ గొల్ల చర్ల రెడ్యానా పరిధిలోని అన్ని తండాలను కలుపుకొని కురవి మండలం బలపాల వరకు మూడు కోట్ల రూపాయలతో తార్ రోడ్ సు మంజూరు చేయించనీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ 15 అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేయించగా ఎమ్మెల్యే చొరవతో డోర్నకల్ మండలానికి మంజూరు చేయించారని 35 సంవత్సరాల నుండి నియోజకవర్గ ప్రజల అభిమానంతో అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే కి లేని ప్రజా ఆదరణ పొందుతున్నాడని, అలాంటి మహా నీయుడు ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కు మండల నుంచి మంచి మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైర్మన్ నాలుదోత్ వీరన్న, వైస్ వైర్మన్ కేశ బోయిన కోటేలింగం, జడ్పిటిసి పొడి శెట్టి కమల రామనాథం, ఎంపీపీడీఎస్ బాలు నాయక్, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకట రెడ్డి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు, కొన్నెలర్లు పోటు జగార్జని, ఆశోక, , జర్పుల వీరన్న, కో ఆప్షన్ మాలబోయిన రాంబాబ్రం, మియా, టిఆర్ఎస్ నాయకులు ఎండి సలీం, కొత్త వీరన్న యశోద లాయర్ రమేష్, ఇంజన్ కృష్ణయ్య, సర్పంచ్ అంకతి సీతారామయ్య, పాల్గొన్నారు.

సహాయం చేయడంలోనే సంతృప్తి

నెక్కంటి సీ ఫుడ్ అడ్మిన్ మేనేజర్ గోపీచంద్

కాశీనాద, నవంబర్ 18 (యదార్థవాది) : కాట్రావులపల్లి దానధర్మాలు ఇతరులకు సహాయం లో ఉన్న మనశ్శాంతి ఆత్మసంతృప్తి మరొకటి లేదని నెక్కంటి సీ ఫుడ్ అడ్మిన్ మేనేజర్ గోపీచంద్ పేర్కొన్నారు. కాట్రాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం అయిన సమారు లక్ష రూపాయలు చేసే ఆక్సిజన్ సిలిండర్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్ అవసరం ఎంతైనా ఉందన్నారు ఇటీవల కోవిడ్ మహమ్మారి విజృంభించిన సమయంలో ఆక్సిజన్ అందుబాటులో లేక అనేకమంది మృతి చెందడం బాధాకరమన్నారు. అందుకే ఆరోగ్య కేంద్రానికి ఆక్సిజన్ సిలిండర్లను అందిస్తున్నట్లు తెలిపారు. రోగుల బంధువులకు పొరుగ్రామ్రం తురలో సుమారు 20 లక్షలతో వికాంతిభవనాన్ని నిర్మించినట్లు ఆయన ప్రకటించారు గ్రామ మాజీ ఉపసర్పంచ్ మునిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ దాతల సహకారం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో గోపీచంద్ నిర్వహిస్తున్న వ్యాపారాల అభివృద్ధి చెంది కాట్రలపల్లి పీహెచ్సీ ఉన్నత సేవలు అందించే ఆసుపత్రిగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఎం రాజశేఖర్ జి విజయ విష్ణు నాయకులు పిట్ట సురేష రావు కృష్ణచేతి రాంబాబు ఎం సత్తిబాబు తోట రాంబాబు సుంకర సీతా రామయ్య కంటే రామారావు చంద్రమౌళి పాపయ్య శాస్త్రి నెక్కంటి సాయి రమేష్ ధమన సింగ్ మధు తదితరులు పాల్గొన్నారు.

మౌళిక సదుపాయాలు లేని..

యస్.వి డిగ్రీ కళాశాల లపైన చర్యలు తీసుకోవాలి

టివియువి రాష్ట్ర కో ఆర్డినేటర్ రమావత్ లాల్ సింగ్.

నిజామాబాద్, నవంబర్ 18 (యదార్థవాది) : తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, ఎ.ఐ.యస్.బి ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భోధన, పిఫ్రం యస్.వి డిగ్రీ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనివర్సిటి రిజిస్ట్రార్ విద్యార్థి వర్గిని గార్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర కో ఆర్డినేటర్ రమావత్ లాల్ సింగ్, ఎ.ఐ.యస్.బి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ భోధన్ పట్టణంలోని యస్.వి డిగ్రీ కళాశాల నిబంధనలకు విరుద్ధంగా ఫైర్ అనుమతి లేకుండా మరియు పెట్రోల్ బంక్సు తాకుతునే ఉన్న భవనంలో కళాశాల తరగతులు నిర్వహిస్తున్నారు. అలాగే పిట్టంలో ఉన్న యస్.వి డిగ్రీ కళాశాల శిథిల వ్యవస్థ ఉన్న భవనంలో కేవలం ఆరు తరగతి గదులతో, రెండు ల్యాబ్ గదులలో, 9 మంది అధ్యపకులతో తరగతులు నిర్వహిస్తున్నారు. కనీస మౌళిక సదుపాయాలు అయిన బాత్రూం, లైబ్రరీ, గర్ల్స్ వెటింగ్ రూం.లు, లేకుండా కళాశాల తరగతులు నిర్వహించడం జరుగుతుంది. కావున నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న యస్.వి డిగ్రీ కళాశాల భోధన్ మరియు పిట్టం కళాశాలలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం

విజయవాడ, నవంబర్ 18 (యదార్థవాది) : ఎస్జీఆర్ జిల్లాలోని విశాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో శుక్రవారం రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల మహిళల షూటింగ్ బాల్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నర్సి సత్యనారాయణ రెడ్డి పాల్గొని ఘనంగా పోటీలను ప్రారంభించారు. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి మానసిక శక్తికి క్రీడల దోహదపడతాయని అన్నారు అలాగే ప్రతి ఒక్కరు క్రీడలను తమ జీవితంలో భాగంస్వగతం చేసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరశ రాముడు షూటింగ్ బాల్ క్రీడా విధి విధానాలను షూటింగ్ బాల్ ప్రొమ్యూజన క్రీడాకారులకు వివరించారు. షూటింగ్ బాల్ క్రీడా కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిందని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా నిరంతరం షూటింగ్ బాల్ సాధన చేయాలని కోరారు. ఈ పోటీలలో 13 జిల్లాల బాలుర జట్లు, 11 జిల్లాల బాలికల జట్లు పాల్గొన్నట్టు అర్హనైజింగ్ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ స్ట్రిన్సిపల్ గుడే రాజా మాట్లాడుతూ ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్హనైజింగ్ కార్యదర్శి రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘ ఉపాధ్యక్షులు జి.మురళి వైస్ ప్రిన్సిపల్ బి.ఉదయ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులు అశోక్ కుమార్, బి.భాగ్యరాజు, పోకతోట త్రావణి, తాలిశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సెలవులను నిషేధించాలి



కార్పొరేట్ సంస్థలు కైరో కులవృత్తి లోకి రావడం ఆక్షేపణీయం

ఎల్బీ నగర్, నవంబర్ 18 (యదార్థవాది) : నాయీ బ్రాహ్మణుల క్షౌరవృత్తిలోకి రిలయన్స్ వంటి కార్పొరేట్ కంపెనీలు రావడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలంగాణ మంగళి కుల వృత్తుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు డి కోరందరామస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం గడ్డిఅన్నారం డివిజన్ దిల్ సుఖ్ నగర్ రాజీవ్ చౌరస్తా ఆందోళన చేసి, నిరసనలు, బైక్ ర్యాలీలు నిర్వహించి అంబాని దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం మీడియాతో రాష్ట్ర అధ్యక్షుడు డి.కోరందరామస్వామి (రాము), ఉపాధ్యక్షుడు తుమ్మనూరి ప్రసాద్, జనరల్ సెక్రెటరీ సి.శ్రీధర్ లు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల క్షౌరవృత్తిలోకి రిలయన్స్ వంటి బడా కంపెనీలు రావడం అన్యాయమని అన్నారు. 'రిలయన్స్ సెలూన్స్' పేరుతో ఏర్పాటు చేయనున్న సెలూన్ల వలన ఎంతో మంది నాయీ బ్రాహ్మణుల పొట్ట కొట్టినట్లు అవుతుందని, వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. నాయీ బ్రాహ్మణుల కులవృత్తిని దెబ్బతీయడానికి కార్పొరేట్ శక్తులు ప్రయత్నించడం దుర్మార్గమైన చర్య అని, రిలయన్స్ ముసుగులో రాష్ట్రంలో సెలూన్లు రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉన్నామని తెలిపారు. నాయీ బ్రాహ్మణుల కుల వృత్తికి ఆటంకం కలిగిస్తూ ఎటువంటి వ్యాపారాలు ప్రారంభించినా వాటిని అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వాలు స్పందించి నాయీ బ్రాహ్మణ సోదరులకు అండగా నిలబడాలని కోరారు. నాయీబ్రా హ్మణుల కులవృత్తి లోకి కార్పొరేట్ సంస్థలు అడుగు పెడితే,తమకు జీవనాధారం లేకుండా పోతుందన్నారు. తమ వృత్తిలోకి పెట్టుబడిదారులు ప్రవేశించకుండా ప్రభుత్వం అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. కులవృత్తులపై ఆధారపడిన నాయీ బ్రాహ్మణులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు మద్దతునివ్వడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నాయీ బ్రాహ్మణులకు ప్రత్యేక జీవో తీసుకుని రావాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 75 వేల కటింగ్ షాపులో రెండు లక్షలకు పైగా పని చేస్తున్నారని, దాదాపు 10 లక్షల మందికి ఈ వృత్తే జీవనాధారమని, ఇప్పటికే స్ప్రెనేటు సెలూన్లు రావడంతో నాయీబ్రాహ్మణుల షాపులు నడవక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో రిలయన్స్ వంటి బడా కార్పొరేట్ సంస్థ వస్తే మాత్రం నాయీ బ్రాహ్మణుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు. రిలయన్స్తో పాటు ఇతర కార్పొరేట్ సెలూన్లను నిషేధించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని, లేనియెడల రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన నాయకులు

డోర్నకల్, నవంబర్ 18 (యదార్థవాది) : జబీవల మొకాలు మార్చిడి శాస్త్ర చికిత్స చేయించుకున్న ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ ను శు క్రవారం, సిరోల్ మండల మన్నెగూడెం గ్రామ టిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు హైదరాబాద్ గాయత్రి హిల్స్లోని రెడ్యానాయక్ నివాసంలో కలిసి పరామర్శించారు, నాయకులు ఎమ్మెల్యేను పరామర్శించి యోగక్షేమాలను తెలుసుకున్నారు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అందించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రజల దీవనలతో త్వరగా కోలుకొని నియోజకవర్గానికి ఇంకా అభివృద్ధి చేయాలని నాయకులు పొడిచెట్టి రామనాథం, హైమావతి, సింగిల్ విండో చైర్మన్ కొండపల్లి సీతారాం రెడ్డి, ఎంపీటీసీ విజయసాలో రెడ్డి కోరారు. వీరి వెంట టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తేలూరి ముత్తయ్య, సొప్పాటీ వైర్మన్లర్ తేలూరి వీరన్నాయి, టీలర్ తేజావతి లక్ష్మణ్, రైతు సమన్వయకర్త డీఎస్ రామ్నాయి, తేజావత్ బాబు నాయక్, నెల్లూరా, వార్డు మెంబర్ వీరబాబు, రవి, వెంకన్న, పోలూరి రమేష్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ను పరామర్శించారు.

పరిగి బిజెపి నూతన కన్వీనర్ నియామకం

గండీడ్, నవంబర్ 18 (యదార్థవాది): పరిగి అసెంబ్లీ బిజెపి నూతన కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది. నూతన కన్వీనర్ గా రూప్ ఖాన్ పేట్ సర్పంచ్ నర్సిములు ను నియోజకవర్గంలోని అన్ని మండలాల బిజెపి అధ్యక్షుల ఆధ్వర్యంలో అందరి ఏకాభిప్రాయంతో వారిని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నుకున్న అనంతరం వారికి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ మాట్లాడుతూ..అందరి ఏకాభిప్రాయంతో నన్ను ఎంపిక చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. అలాగే నియోజకవర్గానికి మొత్తం నన్ను ఎన్నుకున్నందుకు నేను పార్టీ అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తానని రాసున్న అసెంబ్లీ ఎలక్షన్స్ లో మన నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యేని అధికారంలోకి వచ్చినది దానికి మన వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బిజెపి అధ్యక్షుడు ప్రభు నాయక్, సీనియర్ నాయకులు ఏపి రాములు, మండల ప్రధానకార్యదర్శి నరహరి రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ కాకి నరేష్, బాలకిష్టయ్య పాల్గొన్నారు.

అడ్డగోలుగా మాట్లాడితే... అరవింద్ ను తరిమికొడతాం

నీ..బోడగుండుతో అసలు మెదడుందా: ఎంపీ కవిత

మహాబూబా బాద్, నవంబర్ 18 (యదార్థవాది) : మహిళలంటే అంత చులకనా, నోరు అదుపులో పెట్టుకో కసీస సంస్కారం నేర్చుకో అని మహబూబాబాద్ జిల్లా తెరాస అధ్యక్షులు ఎంపి. కవిత హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత విషయంలో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి. బహిరంగ క్షమాపణ చెప్పాలి. తెరాస శ్రేణుల సహనాన్ని పరీక్షించాలని చూడకు. నోటికి వచ్చినట్లు వాగడం రాజకీయం కాదు అరవింద్ రాజకీయాల్లో నువ్వు అరిపోయే దీపానివి, ఎంగిలి ఖద్దరాకులా ఎగిరిపడకని మహాబూబా బాద్ తెరాస జిల్లా అధ్యక్షురాలు ఎంపీ కవిత పేర్కొన్నారు.

ప్రమాదాల నివారణకు.. గుంతలు పూడ్చిన ఎస్సై

దంతాలపల్లి, నవంబర్ 18 (యదార్థవాది) : దంతాలపల్లి మండలంలో పలు రహదారులు గుంతల మయంగా మారాయి రాత్రి సమయంలో గుంతల కారణంగా ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు ఒకే నెలలో వరుసగా ఐదు ప్రమాదాలు జరిగాయి. రహదారులపై గుంతలను పూడ్చవలసిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో ఎస్సై జగదీష్ తన సొంత ఖర్చులతో గుంతలను పూడ్చి మండల ప్రజల అభినందనలు పొందారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indra Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.